# సూత్రధారుడు

పూర్వకాలం నుంచి మన ఆంధ్ర దేశంలో ప్రదర్శించే రక రకాల నాటక స్వరూపాలకు , ప్రేక్షకులు నిర్ణీత సమయానికంటే ముందే వచ్చి కూర్చుని నాటక ప్రదర్శన ప్రారంభించమని ఒత్తిడి చేసేవారు. మరి ఆ ఒత్తిడిని తట్టుకోవటానికోసం, కాలాన్ని గడపటం కోసం ఈ నాటకాలలో సూత్రధారుడు అనే విశిష్ట వ్యక్తికి ఆ బాధ్యతలు ఒప్పగించేవారు. ఒక రకంగా ఇతడు ఆ నాటక బృందానికి నాయకుడు లాంటి వాడు. ఈ సూత్రధారుడి పని ఏమిటయ్యా అంటే నాయక, కథా వస్తువుల విశేషాలు టూకీగా చెపుతూ , మధ్య మధ్య హాస్య చతురత గుప్పించి, అప్రస్తుత విషయాలు చెప్పి ప్రేక్షకుల దృష్టి మరల్చి , నాంది, ప్రస్తావన, భరత వాక్యం మొదలయిన విధులు నిర్వర్తించటం.

నాందీ ప్రస్తావన అయ్యాక అసలు ప్రదర్శన మొదలు అయ్యేది అన్న మాట..

గ్రాంథీకంలో చెప్పాలి అంటే దృశ్య కావ్యమయిన నాటక ప్రయోగానికి, నాటక ప్రయోగానుష్ఠాన బాధ్యత అనే సూత్రాన్ని నీతిన ధరించే వాడు కాబట్టి ఈ వ్యక్తిని సూత్రధారుడు అంటారు అన్న మాట.

అదండీ సూత్రధారుడి పాత్ర , బాధ్యత, సంగతీ, విశేషాలు. ఇంకా మీకు తెలిసిన వివరాలు పంపించమని విన్నపము

మీ వంశీ

Keywords: sUtradhAruDu, nATakam, nAndI prastAvana, nAndi, prastAvana, bharata vAkyam, vidhi nATakam, kAla yApana



PDF created with pdfFactory trial version www.pdffactory.com